క్లుప్తంగా

జోరుగా ప్రచారం

వేములవాడ: వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపిస్తున్నాయి. ఈనెల 13న ఆర్యవైశ్య వాసవీ కల్యాణ మంటపంలో జరిగే ఎన్నిక కోసం నలుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. దీంతో పోటాపోటీగా ప్రచార పర్వం ఊపందుకుంది. ఎన్నికల అధికారులు వీరికి గుర్తులు కేటాయించారు. బైక్ ర్యాలీ, మహిళలతో ఇంటింటి ప్రచారం, గుర్తులున్న కండువాలు వేసుకొని ప్రచారం చేస్తున్నారు. పట్టణంలో మున్నూరు కాపుల తర్వాత అతిపెద్ద ఓటు బ్యాంకు కల్గిన ఆర్యవైశ్యుల అధ్యక్ష ఎన్నికను ఆ కులస్తులు కాస్త ఆసక్తి చూపుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



బస్వాపూర్‌లో చెక్కులు అందిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: బస్వాపూర్ గ్రామంలో శుక్రవారం పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పూర్మని మల్లవ్వకు రూ.60వేలు, వంకాయల సుజాతకు రూ.55వేలు అందజేశారు. సత్తు శ్రీనివాస్‌రెడ్డి, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, దేవరాజు, యాలాల తిరుపతిరెడ్డి, వినోద్, నాగరాజు, లింగం, రమేశ్, సత్తిరెడ్డి, వసంత తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా అరుణ్



నియామక పత్రం అందుకుంటున్న అరుణ్

వేములవాడఅర్బన్: రుద్రవరం గ్రామానికి చెందిన కాసర్ల అరుణ్‌కుమార్‌ను బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా నియామకం చేస్తూ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకు మేనేజర్ సేవలు మరువలేనివి

కోనరావుపేట: బ్యాంక్ మేనేజర్ సేవలు మరువలేనివని ఖాతాదారులు, గ్రామస్తులు అన్నారు. కనగర్తి బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ విష్ణుకుమార్ పదోన్నతిపై హైదరాబాద్ బదిలీ కాగా.. ఖాతాదారులు, గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, డెయిరీ చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి, నాయకులు నంద్యాడపు సాగర్, లచ్చిరెడ్డి, రావులపెల్లి గంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంగపెల్లి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



జనార్దన్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

వీర్నపల్లి: ప్రభుత్వ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో బంజరు గ్రామం నుంచి సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగం సాధించిన కన్నం జనార్దన్, అతడి తల్లిని గ్రామస్తులు శనివారం సన్మానించారు. మల్యాల అశోక్, గుగులోత్ రవి, మహమ్మద్ రఫీ, బట్టు రతిలాల్, పర్లపల్లి శ్రీశైలం, తుడుం జలంధర్, గుగులోత్ విష్ణు, జి.రవిలాల్, జి.రవి, బొంగు తిరుపతి, పి.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న ట్రస్టు సభ్యులు

వేములవాడ: పండుగ పూట పేదలు పస్తులుండకుండా ఉండేందుకు మై వేములవాడ ట్రస్టు ప్రతినిధులు శుక్రవారం అన్నదానం నిర్వహించారు. దసరా పండుగ పురస్కరించుకొని వృద్ధులు, పేదలకు కొత్త దుస్తులను బహూకరించారు. 1,265 రోజులుగా నిత్యం అన్నదానం చేయడంతోపాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో భాగం పంచుకుంటున్న మై వేములవాడ ట్రస్టు ప్రతినిధులను స్థానికులు అభినందిస్తున్నారు. ట్రస్ట్ సభ్యులు మధు మహేశ్, బెజ్జంకి రవీందర్, పాలాస రాజేందర్, చల్లా సత్తయ్య, నక్క వేణు, ఎండీ మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకోం

వేములవాడ: రాష్ట్రంలోని మున్నూరు కాపు కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చరిత్రను వక్రీకరిస్తే ఊరుకోమని రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య హెచ్చరించారు. శుక్రవారం వేములవాడలో విలేకరులతో మాట్లాడారు.



చందుర్తి: బండపల్లి దుర్గామాత మండపం వద్ద హోమం



గంభీరావుపేట: మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో చండీ హోమం

జగజ్జనని.. జగన్మాత..

సిరిసిల్లటౌన్/చందుర్తి: దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తులు పూజలు చేస్తున్నారు. సిరిసిల్ల మానేరు తీరంలోని తుల్జాభవానీ ఆలయంలో శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. మహిషారుమర్దిని రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. బండపల్లి శ్రీవెంకటేశ్వర యువసేన ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద శుక్రవారం హోమం నిర్వహించారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలోని సీతారాంబజార్ ఏరియాలో మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు.

బోయినపల్లి: తడగొండ, బోయినపల్లి గ్రామాల్లో మండపాల వద్ద చండీహోమం నిర్వహించారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో కుంకుమ పూజ నిర్వహించారు. చండీ యాగంలో భక్తులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కనగర్తిలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.



కోనరావుపేట: కనగర్తిలో కుంకుమ పూజ



ఇల్లంతకుంట: మహిళల కుంకుమ పూజ



సిరిసిల్ల తుల్జాభవానీ ఆలయంలో యజ్ఞం



బోయినపల్లి: తడగొండలో చండీ హోమం

దుర్గామాత సేవలో విప్



చందుర్తిలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి: మండల కేంద్రంలో దుర్గామాత మండపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేములవాడ: పట్టణంలోని భగవంతరావునగర్‌లో అమ్మ భవాని ఉత్సవ కమిటీ, బీజీఆర్ యూత్, సుభాష్‌నగర్‌లోని మహంకాళి యూత్, టైగర్ యూత్, శివసేననగర్‌లో శివసేన యూత్, రాంమందిరంవీధిలో రాంమందిర్ బాయ్స్ యూత్, శాస్త్రినగర్, వాసవినగర్‌లో లక్కీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు.

గంభీరావుపేట: లింగన్నపేట వేద పాఠశాలలో చండీ మహా యాగంలో విప్ పాల్గొని పూజలు చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాజనర్సింహారెడ్డి, అక్కపల్లి బాలయ్య, గంగిస్వామి, నాంపల్లి, రాజనర్సు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో దుర్గామాతను విప్ దర్శించి పూజలు చేశారు. డీసీసీ కార్యదర్శులు తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, గండి నారాయణ, శ్రీనివాస్, భూమేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

కోనరావుపేట: పురాతన ఆలయమైన చిన్నన్న పెద్దన్న మల్లికార్జునస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మామిడిపల్లి గ్రామంలో దాతల సహకారంతో చిన్నన్న పెద్దన్న దేవాలయ పునః నిర్మాణంలో భాగంగా ఆలయానికి 108 మెట్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.



జిల్లెల్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

తంగళ్లపల్లి: జిల్లెల్ల గ్రామంలో శుక్రవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒకచోట చేరి పాటలు పాడుతూ ఆడారు. గ్రామంలో ప్రతి సంవత్సరం పది రోజులపాటు బతుకమ్మను పూజిస్తామని, దసరా ముందు రోజు సద్దుల బతుకమ్మను కొలుస్తామని గ్రామస్తులు తెలిపారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

మండపాలకు విరాళం అందజేత

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని దుర్గాదేవి మండపానికి పూజా సామగ్రి నిమిత్తం మండల యువజన సంఘాల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి రూ.10వేలు శుక్రవారం విరాళంగా అందజేశారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న మండపాలకు పూజా సామగ్రి నిమిత్తం రూ.5వేలు విరాళంగా అందజేశారు.

విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

ఎల్లారెడ్డిపేట: హైదరాబాద్‌లోని నాంపెల్లి ఎగ్జిబిషన్ మైదానంలో దుర్గాదేవి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ బుగ్గ కృష్ణమూరిశర్మ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేటలో శుక్రవారం మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతి ఏడాది అమ్మవారిని నెలకొల్పుతారన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు విగ్రహం చెయ్యి విరగ్గొట్టి పడేశారని అన్నారు.

ఎల్లారెడ్డిపేటలో పద సంచాలన్ ర్యాలీ



ఎల్లారెడ్డిపేట: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం పద సంచాలన్ ర్యాలీ నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఎల్లారెడ్డిపేట ఖండ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల నుంచి ప్రాథమిక ప్రారంభ శాఖ శ్రీచైతన్య స్కూల్‌లో నిర్వహించారు. అందులో భాగంగా విజయదశమిని పురస్కరించుకొని ఎద్ల అంగడి బజార్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీ తీశారు.

జయప్రకాశ్ నారాయణ్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల: భారతరత్న లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని జేపీనగర్‌లో శుక్రవారం నిర్వహించారు. జనతాదళ్(యూ) నాయకుడు అంబాల మల్లేశం మాట్లాడుతూ.. జయప్రకాశ్ నారాయణ్ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడ్డారని, సంపూర్ణ క్రాంతి పథకంతో యువతకు ఆదర్శంగా ఉన్నారన్నారు. ఆయన జ్ఞాపకార్థం సిరిసిల్లలో జేపీనగర్‌గా నామకరణం చేసినట్లు గుర్తు చేశారు. నాయకులు అల్లె సత్యనారాయణ, కుసుమ రాఘురాములు, జి.బాలరాజు, మంగళారపు జనార్దన్, వేముల శ్రీనివాస్, బొల్లి అంబాదాస్, పాము ఆంజనేయులు, బొద్దుల రవీందర్, శంకర్, మహేశుని దేవదాస్, అట్టల సత్తయ్య, కుసుమ గణేశ్, గాజుల నర్సయ్య, గాలి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలపై అవగాహన



తంగళ్లపల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో తపాలా శాఖ అందిస్తున్న సేవలపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తపాలా వారోత్సవాల్లో భాగంగా తపాలా శాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. తపాలా శాఖ అధికారులు మాట్లాడుతూ.. పిల్లలు చిన్నతనం నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని అన్నారు. సుకన్య సమృద్ధి యోజన, సేవింగ్స్ ఖాతా, తపాలా బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తపాలా శాఖ సిరిసిల్ల సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ గజ్జెల వేణు, మహిళా సాధికారిత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ బి.రోజ, పోస్ట్ మాస్టర్ కనకయ్య, మెయిల్ ఓవర్సీర్ రాజు, అంగన్వాడీ సూపర్‌వైజర్ నిర్మలదేవి, సఖి కౌన్సిలర్ అంజలి పాల్గొన్నారు.

పోయిన బైక్ దొరికింది..



అపహరణకు గురైన ద్విచక్ర వాహనం

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన గడ్డం ఆనందంకు చెందిన ద్విచక్ర వాహనాన్ని గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. పోలీసుల చొరవతో 24 గంటల్లోనే దొరికింది. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద గల తన ఇంటి వద్ద రాత్రి బైక్‌ను పార్క్ చేసి ఉంచాడు. ఉదయం చూడగా వాహనం కనిపించలేదు. దీంతో శుక్రవారం బాధితుడు ఆనందం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు.. సిరిసిల్లకు చెందిన యువకుడు దొంగిలించినట్లు గుర్తించి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రమాకాంత్‌తో పాటు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం



బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

వీర్నపల్లి: రంగంపేట శివారులోని మైసమ్మ గుడి వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బాబాయిచెరువుతండాకు చెందిన బానోత్ రాజు మనమరాలిని వెంటబెట్టుకొని వట్టిమల్లకు బయలుదేరాడు. మలుపు వద్ద ఎదురుగా వస్తున్న బస్సును గమనించకుండా తన టీవీఎస్ ఎక్సెల్‌తో ఢీకొట్టాడు. స్వల్ప గాయాలైన ఇద్దరిని 108 అంబులెన్స్‌లో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ఆర్థిక సాయం

ఇల్లంతకుంట: పెద్ద లింగాపురం గ్రామ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు అనారోగ్య బాలుడి వైద్య చికిత్స నిమిత్తం శుక్రవారం రూ.14వేలు అందజేశారు. గ్రామంలోని గొల్లపల్లి గణేశ్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతుండగా.. ఆసుపత్రిలో చేర్పించారు.

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లికి చెందిన నిరుపేద యశోదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంచం పట్టగా.. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళీగౌడ్ శుక్రవారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

కళాకారులకు డప్పులు అందజేత



నిజామాబాద్‌లో కళాకారులకు డప్పులు అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

కోనరావుపేట: నిజామాబాద్‌లోని డప్పు కళాకారులకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కళాకారులకు ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. లంబ రాజు, తాళ్లపెల్లి ప్రభాకర్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజయ్య, తిరుపతిరెడ్డి, శోభన్, మనోహర్, కళ్యాణ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: దుమాలలో అధికారులు రూ.లక్షలు ఖర్చు చేసి వైకుంఠధామాన్ని నిర్మించారు. ప్రజలకు దహన సంస్కారాలు నిర్వహించడానికి వైకుంఠధామంలో అన్ని ఏర్పాట్లు చేసినా.. అక్కడికెళ్లడానికి దారి లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పొలం గట్ల వెంట మృతదేహాలను మోసుకెళ్తున్నారు. వెంటనే వైకుంఠధామానికి వెళ్లడానికి దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సత్తయ్య, ఎంపీడీవో, ఎల్లారెడ్డిపేట, సెల్ నం.: 9989773073

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు పంచాయతీ ఈవో రాజు తెలిపారు. ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. శ్రీశివకేశవ ఆలయం నుంచి స్కూల్ మైదానం వరకు ఉత్సవాలను నిర్వహించే ప్రదేశాల్లో లైట్లు, డీజేలు ఏర్పాటు చేశామని అన్నారు.

కార్మికులకు దుస్తులు అందజేత



దుస్తులు అందిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

ఇల్లంతకుంట: అనంతగిరి గ్రామ పంచాయతీ కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కుంచం సత్యనారాయణ శుక్రవారం ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీ పరశురాములు, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	22	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	03	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	09	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	29	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	31	448
పార్వతీపురం స్పెషల్	32	672
పార్వతీపురం సాధారణ	30	336

- వేములవాడ

పరామర్శ



లక్ష్మిని పరామర్శిస్తున్న చక్రధర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు బండారి లక్ష్మిని శుక్రవారం తన నివాసంలో కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి కనిమేని చక్రధర్‌రెడ్డి పరామర్శించారు. లక్ష్మి వారం రోజుల క్రితం ఇంట్లో కాలు జారి కింద పడగా.. తుంటి ఎముక విరిగి గాయాలపాలైంది. ముస్తాబాద్ మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్‌రావు, బాపురావు తదితరులున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

గంభీరావుపేట: మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై శివకుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వీర్నపల్లి: మండలంలో శనివారం దసరా పండుగ సందర్భంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని ఎస్సై ఎల్లయ్యగౌడ్ అన్నారు. దసరా రోజు బహిరంగ మద్యపానం చేయొద్దంటూ పలు సూచనలతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు.

తంగళ్లపల్లి: మండలంలో దసరా పండగ సందర్భంగా స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎస్సై బి.రామ్మోహన్ ప్రకటనలో తెలిపారు.

ముస్తాబాద్: విజయదశమిని ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై గణేశ్ కోరారు. అర్ధరాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

నేతన్నలకు పని కల్పించాలి

సిరిసిల్లటౌన్: పనుల్లేక ఆత్మహత్యలకు పాల్పడిన నేతన్నల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ కోరారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 365 రోజులు పని కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 11 నెలలు పూర్తయిందని ఇప్పటికే 48 మంది నేతకార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ నాయకులు కొక్కుల ప్రసాద్, రమేష్, లింగయ్య, అరుణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే వరి ధాన్యం

సిరిసిల్ల అర్బన్: పట్టణ పరిధిలోని పెద్దూరు, పెద్దబోనాల బైపాస్‌లో కొందరు నడి రోడ్డుపై ధాన్యం పోయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి సమయంలో కరెంట్ పోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముందని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.